# ప్రగతి

అవనిగడ్డ సూర్యప్రకాష్



ఆది పర్వత శిఖరాలలోనున్న ఒక పెద్ద లోయ ఆ శిఖరాగ్రాలనుండి, పరవళ్ళు త్రొక్కుతూ, వివిన్న ధ్వనులతో, వీనులవిందుగా, కన్నుల పండువుగ, వయ్యారంగా పురకలు వేస్తూ జారుతోందా జలపాతం. అక్కడ ప్రకృతి కాంత అందంగా అలంకరించుకున్న నిండు జవ్వనివలె వుంది. ఆయా ప్రదేశాలలో, తమశోభకు గర్విస్తూ, ఆనందంతో నృత్యం చేస్తున్నట్లున్నాయా వృక్షాగ్రములు. కోయిలల శబ్దాలు రాగాలు పలుకుతున్నాయి. ఆ పరిసరాలు వీక్షిస్తున్న నీలి మనసును. సవ్వడి చేస్తుందా వింత ప్రకృతి. పరిమళాలు చిందుతూ, వికసించిన పుష్ప సమూహం, తమ హృదయాలతో చేసుకునే బాసలు వింటూ, ఆ సుందర దృశ్యాల్ని చూస్తూ, తన్మయత్వంలో మునిగిపోయింది నీలి.

రసిక రాగ మలయ మారుతంలా వస్తున్న మురళీనాదం వినగానే నీలి హృదయంలో పూలజల్లు కురిసినట్లైంది. దానికి కారణం అది తన మావ వూదే పిల్లన గ్రోవి కావడం. దానితో పాటు మెల్లగ పాట కూడా విన వస్తున్నది.

"పొద్దు వాలిపోయె పిల్లా!
ఎదురిపోతి వేసెతివో.
పాడు మనసు వూరుకోదే
పదే పదే నిన్ను కోరె. ॥పొద్దు॥
మక్కువల్లే వున్నావు పిల్లా! మహా
చక్కంగా నా చెంతకు రావే.
నిక్కులన్నీ తొలగిపోయె
ఒక్కలాగ కలసి వుందామె. ॥పొద్దు॥
పిల్లగాలి చల్లంగా యీసె
అల్లి గుండె అల్లరిసేసె.
వెన్నెల కాసిన పున్నమిలాగా
వెన్నెనోన్న బాసలు సేయంగరావె ॥పొద్దు॥
మిన్నుల మబ్బులు తాకె
తెన్నుల కన్నులు వెదికె.
ఒంటిగ ఓ పని తా బతుకె
జంటగ రమ్మని నిను కోరె. ॥పొద్దు॥

మావ పాట వింటున్న నీలి ముగ్ధురాలైంది.

కండలుతిరిగిన బాహువులు, ఎత్తైన వక్షస్థలం, పెదవులపై చిందే దరహాసం, కోటేరు తీరిన ముక్కు. చిలిపి చూపుల అల్లర్లు, అందానికి అర్థంలా మూర్తీభవించిన వింతైన విగ్రహంతో ఎప్పుడూ హుషారుగా వుండే తన మావను చేరింది నీలి.

"మావా..." పిలిచింది నీలి.

పాట పల్లవిలో వుండిపోయిన మావ నీలిని అంతగా పట్టించుకోలేదు.

చిరుకోపం ప్రకటిస్తూ, "మావా..." బిగ్గరగా పిలిచింది మావ మీదకొరుగుతూ...

ఉలిక్కిపడ్డాడు మావ.

ఒక్కసారి పక్కున నవ్వేసింది నీలి.

తిరిగి చూసి, "ఓ..నువ్వా..నీలి ... ఎంత సేపైంది వచ్చి..." అడిగాడు మావ.

"ఇప్పుడే"...సాదరంగా పలికింది నీలి.

కోకిల స్వరం వంటి నీలి పలుకులు విని తియ్యని తలపులతో అలాగే చూస్తూ వుండిపోయాడు మావ.

"ఏంది మావ మరీ కొత్తగా చూస్తుండావ్" అంది గోముగా.

"ఏఁవీ లేదు నీలి. ఎన్నడు కానని అందం యీనాడు నీలో అట్టే కానొస్తుందాది" అంటూ నిస్తుబోయాడు మావ.

మావ మదిలో మెదులుతున్న కలవరపాటు వూహాలకు అతీతంగా ప్రయాణం చేస్తోంది. నీలాకాశంలో మొయిలు రాజులు పందెం వేసుకున్న విలా కోటీలు పడుతూ పరుగులు తీస్తున్నాయి. వాటితోపాటు మనసు కూడా పరుగు తీస్తుంది ఆలోచనలలోకి...

"మీనాలవంటి నయనాలనుండి ప్రసరించే కాంతి కిరణాలు చీకటి రాజ్యాన్ని యేలే ద్యుతి భూషణంలా సంతరిస్తున్నాయి. శిల్పి భూయిష్ఠ మయిన నాసిక ద్వయంనుండి వచ్చే ఉచ్ఛ్వాస,

చదవండి!
జాతీయ అంతర్జాతీయ
రాజకీయాలు, వ్యాఖ్యలు,
విమర్శలు, చెణుకులు
విజ్ఞాన విశేషాలు
వ్యవసాయరంగం, సినిమా
మున్నగు శీర్షికలతో
"ఆంధ్రవాణి"
వారం వారం వెలువడుతోంది.

నిశ్వాసలు వలపాగ్నిని రగిలిస్తున్నాయి. పగడాల వంటి పెదవులు తీయటి ముద్దుల కొరకు ఎదురు చూస్తున్నట్లున్నాయి. మిలమిల మెరిసే దేహం హొయలుతో కూడిన సొగసు నింపుకున్నదా యన్నట్లున్నది".

ఊహాలు నుండి బయటపడి తన రెండు చేతు లతో అమాంతంగా గుండెలకు హత్తుకున్నాడు నీలిని. కొన్ని నిముషాలపాటు వారిద్దరి మధ్య మౌనం నాట్యం చేసింది.

నీలి మనసులో హరివిల్లు విరిసింది.

కోటి వీణలు మీటినట్లు వినిపించింది.

మావ కౌగిలిలో తన్మయత్వం చెందుతూ, తప్పించుకోటానికి ప్రయత్నిస్తున్నట్లు అభినయిస్తూ, "ఏంది మావ, ఇలా అయిపోయావ్!" అంది లేని కోపాన్ని తెచ్చుకుంటూ.

"నీలీ! నిన్ను చూత్తుంటె యీ నా దెందుకో నామనసు ఏదో ఐపోతుంది." అంటూ ఆవేశంగా మళ్ళీ తన కబంధ హస్తాలలోకి లాక్కున్నాడు.

మావలో యిమిడిపోయింది నీలి.

వారిలో కొంచెంసేపు ప్రణయం రాజ్యం ఏలుతూ వుండిపోయింది.

ఆ ప్రశాంత ప్రకృతిశోభలో వూహాలతో వూసు లాడుకుంటున్నాయి వారి మనసులు.

* * *

పసితనంలోనే తల్లిని పోగొట్టుకున్న నీలి ని ఎంతో గారాబంగా సాకేడు దాని అయ్య. అది చాలా గడుసు తనంతో, అభిమానంతో పెరుగుతూ వచ్చింది. మట్టిలో మాణిక్యం లాంటి నీలికి. వయసు యెరిగిన తొలిరోజులలోనే మావ తో పరిచయం యేర్పడింది. ఆ పరిచయం ప్రేమగా మారి ప్రణయందాకా వచ్చింది. ఎప్పుడూ తన మావ దప్ప దానికింకో ఆలాపన వుండదు. కొండకోనల్లో తిరుగుతూన్న యీ లేడిపూవ అంద చందాలకు ముగ్ధులై, ఎందరో నీలిని మనువాడాలను కున్నారు కాని మంచి చలాకిగా మాటలు రువ్వుతూ, నవ్విస్తూ, అందరి మనసులలో చోటు చేసుకున్నా, యీ కోమలి మనసులో మావ తప్ప ఎవ్వరూ తావుచేసుకోలేకపోయారు.

* * *

గూడెం బయట వున్న చెట్టుక్రింద కూర్చుంది నీలి, యథాలాపంగా కొమ్మల మాటున ఆకుల సందులనుండి కిరణకాంతులు నేలమీద ముగ్గులు పరచుకున్నాయి.

ఎప్పటిలా నీలి కొరకు వచ్చాడు మావ.

మెల్లగా నీలి ప్రక్కకు జేరి తనవైపుకు త్రిప్పుకుంటూ, "యేటీ ఆలోచిత్తుండావ్... లాలనగా అడిగాడు.

"మావా'...ఒక్క ఉదుటితో మావగుండెల మీద తల వాల్చింది.

ఒక్కసారిగ కళ్ళలో పేరుకొన్న కన్నీళ్ళు టొటటొటా కార్చేసింది.

నీలి కన్నీళ్ళను చూడలేకపోయాడు "మావ" విలవిలలాడుతున్న మనసును అదుపులోకి తెచ్చు కుంటూ, 'నీలి' చెంపలమీదుగ కారుతున్న కన్నీ ళ్ళను తుడుస్తూ, "ఏం జరిగింది"...అంటూ బాపోయాడు.

తన మనసులోని మాటలు "మావ" కెలా చెప్పటం, మాటలు రావడంలేదు. గుండెల్లో రగుల్తున్న బాధను భరించలేక కొంచెం తటపటా యిస్తూ చెప్పేసింది.

"మావా! మా అయ్య నాకు 'యిడెం' నిచ్చయం చేసాడంట వచే పున్నంనాడు అమ్మోరి గుడికాడ! ఆ 'జోగులు' గాడితో మను వంట"...యెక్కి యెక్కి ఏడ్చేసింది.నీలి

మావకి ఆ మాట వినిపించగానే గుండెలో అగ్నిభాండం పగిలినట్లయింది. కళ్ళల్లో గిర్రున నీళ్ళు తిరిగాయి. పరిపరి విధాలుగ మనసు పరు గులు తీస్తుంది. భయంకరమైన సంద్రములో సుడిలా కొట్టుమిట్టాడుతూ, తిరుగుతుంది తన మనస్సు.

"ఇప్పుడేం చేయాలి?" అర్థం కాని ఆవేదన అంతరంగాన్ని తొలిచివేస్తుంది. నేనేమయినా బాధ లేదు. నా నీలి మాత్రం సుఖంగా బతకాలి, అను కుంటూ ఆలోచనల నుండి ఒక నిశ్చయానికి వచ్చాడు మావ

"నీలి మీ అయ్య సెప్పినట్లు యినుకో, మీ అయ్యను కాదని మనం మనువు చేసుకోటం అంత మంచిది కాదు." బాధను మింగుతూ అన్నాడు.

"నువ్వులేందే నేను అతకలేను మావ ఎప్ప టికీ నీ యెంటే వుంటా! ఎక్కడికేనా యెల్లి పోదాం" మావ... ఆశలు నిండిన గుండెతో అందినీలి.

"ఒద్దు నీలి ఒద్దు. మీ అయ్యకి గారాలు కూతు రువి. నా యెంట తీసుకెళ్ళి మీ అయ్యను కష్ట పెట్టడం నాకిష్టం లేదు" ఔదార్యంతో అన్నాడు.

"మావా నేను చాలా దురదృష్టవంతురాలిని. కాబట్టే అమ్మను పోగొట్టుకున్నాను. అమ్మేవుంటే, అయ్యకు నచ్చజెప్పి మన మనువుకి ఒప్పుకునేలా చేసేది. అయినా మనసులు కలిసినోళ్ళం. ఇడి పోయి యెలా బతకాలి" -ఏదో పోగొట్టుకున్నదిలా అంది నీలి.

మనసుకి. మనిషికి మధ్య జరిగే పోరాటంలో యిరుకున పడాడు మావ

"మరిసిపో నీలి. నన్ను మరిసిపో. మీ అయ్యను బాధపెట్టక ఆ జోగుటని చేసుకుని నీవైనా సుఖంగా బతుకు ... సుఖంగా బతుకు" ముఖం ప్రక్కకు త్రిప్పుకుని యేడ్చాడు మావ.

మావా గానిజం సెప్పు. అదే కోరుకుంటే నేను బతకలేను. ఇక నీవు కాదంటే తప్పక సచ్చి పోతాను— యేడుస్తూ మావ కాళ్ళదగ్గర కుప్పగా కూలిపోయింది నీలి.

నీలి ఎంతమాటన్నావ్, ఎప్పటికీ అలాటి మాటలు అనొద్దు నీలి. నేను భరించలేను"... బాధను వ్యక్తంచేస్తూ అన్నాడు.

శాశ్వతంగా నిలిచిపోయిన నీలి మొహరుని తుడిచివేయటం మావకి సాధ్యం కాలేదు.

ఒక నిర్ణయానికి వచ్చాడు మావ

"సరే నీలి లే... నీ యిష్టంగానే కానీ, అన్ని టికి ఆ కోన దేవతనే నమ్ముకుందాం" అన్నాడు మావ.

ఆ మాట వినగానే నీలికి మనసులో మల్లెలు విరిసినట్లనిపించింది.

కటిక చీకటిలో అరుణకాంతులు నెలకున్నట్లని పించింది

గున్నమామిడికొమ్మపై గువ్వల జంటప్రేమతో చేసుకునే కవ్వింపులు చూస్తున్న నీలి పులకితు రాలై మావకళ్ళలోకి ఆశగా చూసింది,

ఏమెరుగనివాడిలా కొంచెంసేపు అభినయించి గుండెల మీదకు లాక్కున్నాడు మావ, నీలిని.

ఆకాశంలో అంబరములు మెల్లగా క్రమ్ము కుంటున్నాయి. పవనాలు చల్లగా వీస్తున్నాయి.

మబ్బుల నీలి ముసుగులోకి జేరుకుంటూ "నిరంతర సౌభాగ్యంతో నిలిచిపొండి" అని దీవించి తప్పుకున్నాడు బాలభానుడు.

చీకటి ఛాయలు అలుముకుంటున్నాయి.

అప్పుడే సన్నగా జల్లు ప్రారంభమైంది.

ఆ జల్లు మాటున ఆనందంగా వుండిపోయారు. మావ, నీలి.

* * *

అంతరిక్షంలో ఎఱ్ఱని కిరణాలు క్రమంగా అంతరించి పోతున్నాయి. ఆ అమరసంధ్యా సమ యము ఎంతో అందంగా వుంది. ప్రకృతి సిద్ధంగా మలచబడిన ఆ జలపాతం శోభాయమానంతో వెల్లి విరుస్తుంది.

ఆ కొలను గట్టున నీలి కూర్చుంది. జారుతున్న జలపాతం నుండి ఒకదాని వెంట ఒకటి దూసుకు వస్తున్న అలల పలవరింపులు చూస్తూ, చిరుగాలి కెగిరి చెక్కిళ్ళమీద నాట్యంచేస్తున్న ముంగురుల్ని మెలిపెడుతూంది.

ఉచ్ఛ్వాస, నిశ్వాస పోరపడిలో వున్నత వక్ష స్థలం ఎగిసి పడుతు మరులుగొల్పుతుంది.

సన్నజాజి పువ్వులాంటి శరీరానికి, వంగపండు రంగు చీరను మోకాళ్ళ వరకు మడిచి కట్టింది.

విరబూసిన పున్నమి జ్యోత్స్నలో అరవిచ్చిన కలువలా వున్నదా తలోదరి.

ఆ వీటి వొడ్డున కూర్చున్న నీలిని చూస్తున్నాడు, దూరంగా ఫారెస్ట్ ఆఫీసర్ ప్రేమ్‌చంద్.

కొండకోనల్లో తిరుగుతున్న నీలి అందచందాలకు ఒక్క క్షణకాలంపాటు నిశ్చేష్టుడై, అలముకున్న తమిని తొలగించి, పండు వెన్నెలలాంటి ద్యుతినిచ్చే విందు చందమామ వంటి చక్కనైన వదనంతో ఆ వనానికే ఒక రాణిలా ప్రకాశిస్తున్న ఆ విందైన విగ్రహాన్నిచూస్తూ, విస్మయపోయాడు

మెల్లగా నీలి పరిసరాలవైపు వచ్చి, "ఏయ్! పిల్లా! నీ పేరేమిటి?"... కానిస్తున్నట్లు అడిగాడు ప్రేమ్‌చంద్.

నీలికి ఆ పిలుపు వినగానే వొళ్ళు గగుర్పొడిచినట్లైంది. ఎప్పుడూ వినిపించని గొంతు కొత్తగా వినిపించింది. తిరిగి చూసి లేచి నిలబడింది. "ఏయ్! ఎవరు నువ్వు! పిల్లా గిల్లా! అంటూం దావ్! ఏం! ఒళ్ళు యేమన్నాయిదిగా వుందా!" ...... కోపంగా అంది నీలి.

నీలి వంక తదేకంగా చూస్తున్నాడు. స్వర్ణవర్ణంలా మెరుస్తున్న ఆమె శరీరంలో అణువణువునా పరిశీలిస్తున్నాడు... ప్రేమచంద్.

"ఏయ్! ఏం దలా చూస్తుంవ్! బొమ్మనను కున్నావా".

"లేదు! బొమ్మరూపంలో నిలిచిన మనిషివేనను కున్నాను..." పరసంగా అన్నాడు.

"ఏయ్! మాటలు తిన్నగా రానీ"...దురుసుగా వచ్చింది ప్రేమ్‌చంద్ మీదకి...

"ఆహా! కోపంలోకూడా ఎంత అందంగా ప్రకాశిస్తున్నావ్!" ... చెయ్యిపట్టుకుని దగ్గరకు లాక్కున్నాడు.

నీలిలో తామసం నిలవలేక పోయింది... చెళ్ళుమని చెంపమీద చరిచింది.

ప్రేమ్‌చంద్ దిగ్భ్రమ చెందాడు.

ఒక్కసారిగా అతని మనసులో కోరిక చెలరేగింది.

శరీరంలో విద్యుత్తు నరనరాల ప్రాకింది. రక్తంలో వురవడి పహించలేకపోయాడు. అతనిలో వాంఛ, పుడులువిప్పి వికట నృత్యం చేస్తున్నది.

నీలిని బలాత్కరించటానికివుద్యుక్తుడయ్యాడు. ఆకలిగొన్న సింహంలా రాక్షసత్వంతో దగ్గరకు సమీపిస్తున్నాడు.

నీలి భీతహరిణంవలె వెనుకంజ వేస్తూంది. ఒకవైపు భయం, ఆందోళన పెరుగుతున్నా తనలో పౌరుషం మాత్రం నాట్యం చేస్తూనేవుంది.

అమాంతంగా కౌగలించుకున్నాడు నీలిని.

విభ్రాంతపోయింది నీలి. అతని కౌగిలినుండి పెనుగులాడింది. పెనుగులాడి, పెనుగులాడి అలసి కాలేదు.

ముఖమంతా రక్కేసింది. ఒళ్ళంతా రక్తం కారేట్లు కొరికేసింది. తనకు జరుగుతున్న మానభంగాన్ని భరించలేకపోయింది. పోరాడి, పోరాడి తన శక్తినంతా కోల్పోయింది. ఏమీ చేయలేని నిస్సహాయురాలైంది. తన ఆశలు, ఆశయాలు ఒక్కసారిగా మట్టిలో కలసి నట్లైనవి. చివరికి తనువుని అప్పగించి, జీవచ్ఛవంలా వుండిపోయింది

పైశాచిక హస్తాల మధ్య నలుగుతూ, పంజరపు చిలకలా వుండిపోయింది.

పవిత్రమైన తన శీలం అపవిత్రమై పోయింది

నికృష్టమైన విధి వైరుధ్యపు ప్రవృత్తిలో ముకుళించుకు పోయిందా తరుణి

పరిమళాల సౌరభాన్ని చిలుకుతున్న పుష్పం, వసంతంలో వికసించి, హేమంతంలో తడిసి. ప్రచండ ప్రభాకరుని కిరణాలు తాకి వాడి మాడి పోయింది.

* * *

నీలిలో అవమాన జ్వాల దహించి వేస్తూంది బ్రతుకే భారంగా కనిపిస్తూంది. మదిలో పెంచుకున్న ఆశలు మసిగా మాడిపోయాయి. ద్యుతి నిండిన తన జీవితంలో తమిరేఖలు అల్లుకున్నాయి. హృదయంలో బ్రద్దలైన అగ్నిపర్వతాల ప్రవాహ తాండవానికి తట్టుకోలేక పోతోంది. తనకు జరిగిన అప్రతిష్ట తనలో ఆరని హోమంగా తయారైంది.

పనికోసం పట్నానికి పోయిన మావ ఇంకా తిరిగి రాలేదు ఒక ప్రక్క "మావను చూడ అని కాంక్షవున్నా, మరొక ప్రక్క తను మావ కంట పడాలంటే తనపై తనకే అసహ్యం వేస్తూంది.

అడుగులు వేస్తున్నా నడుస్తున్నట్లు లేదు. ఆరని అవమానం వెంబడిస్తూంది. అంతరాలాల్లో ఆరని అగ్ని ఆందోళన చేస్తూంది ఎదలో మండుతున్న జ్వాల మరింత పెద్దదిగా రగుల్తుంది. శరీరంలో రక్తం ఉరకలు వేస్తూంది.

రోజులు గడిచిపోతున్నాయి. నీలి కృశించిపోతోంది. గూడెం మాత్రం వింతగా చూస్తూంది. రోజూ తను తిరిగే కొండలు హేళనం చేస్తూ, దూరంగా పొమ్మంటున్నాయి. వనంలోని వృక్షాలు వెక్కిరిస్తున్నట్లున్నై, ప్రకృతిమాత దైన్యంగా చూస్తున్నట్లుంది. నీలికిమాత్రం శాంతిలేదు.

కైజారు మొలలో దోపుకుని, పట్నానికి ప్రేమచంద్ కొరకు రోజూ కొండప్రాంతమంత




నైలెక్సు యింబ్రాయిడరి చీరకట్టుకున్న చిన్నది
ఆమె అందమంతా చీరెలోనే ఇమిడి వున్నది
ఆ చీరెకు సరిపోయే మ్యాచింగు జాకెట్టు వేసుకున్నది
జడలోన మల్లెపూలు తురుముకున్నది
తన హొయలంతా మనకు చూపుతున్నది
ఎందుకమ్మా అంత హొయలంటే?
ఆ ప్రభావమంతా నాది కాదమ్మా
అదంతా నేకట్టుకున్న చీరెలోనే వున్నదమ్మా
ఎక్కడిదమ్మా అంత చక్కని చీరె?
నాకు చెప్పవమ్మా? అందాల చిందే
ఇలాటి చక్కని చీరెలు ఇంకెకడ దొరుకుతాయమ్మా?
విజయవాడ
అశోక్ స్టోర్స్ లోనే!

# ఆశా గీతిక

— యలమంచిలి శివాజీ

తమ్ముడూ! సాగిపో!
మున్ముందుకు సాగిపో!
'అవిగో' - అవి 'సహారా' - ఎడారులు
అక్కడ మిగిలేది శూన్యం,
ఆ శూన్యంకేసి చూడకు,
శూన్యంకేసి చూసి - నీ జీవితం -
శూన్యం చేసుకోకు - తమ్ముడూ!

'ఆశా గమ్యం' - నీ పూదోట
ఆ పూదోటలో ఆశల
కుసుమం
కుసుమింప జేసుకో!

ఆశలకుసుమంలో
సత్తావిని గ్రోలుతూ
బ్రతుకు కొనలందు
మిగిలున్న కొనపూపిరి అందుకుని -
బంగారు కలలు కంటూ - 'భావి గమ్యం'
వెదుకోకు— తమ్ముడూ! - 'అంధకారం'
నిండిన జీవితం గూర్చి
చింతిల కనవరతం! - 'దీక్ష ఓర్మి'
నీ - ఆయుధాలు - తమ్ముడూ!

ఒదుడుదుకుల
నీ జీవన నౌకను
మెల మెల్లగ
సాగిపోనియ్! సాగిపో!

జీవితం - ఎప్పుడూ
నందన వనాలు పూయాలని
వెన్నెల వానలు కురియాలని
ఆశించకు తమ్ముడూ

జీవితం - పరిమళ భరితమూ
గులాబితోటే కాదు -
ముళ్ళతో కూడిన
గులాబితోట - తమ్ముడూ.

అందుకే!
నిర్భయంగా సాగిపో!
మున్ముందుకు సాగిపో!

---

గాలిస్తోంది.

ప్రేమ్‌చంద్ ఎక్కడ కనిపించినా పొడిచేయా అన్న ఆమె నిర్ణయం అణువణువునా వెంటాడుతుంది, ఎన్నిరోజులు గడిచినా ప్రేమ్‌చంద్ కాదు కదా అతని నీడకూడా పడలేదు ఆ కొండలమీద. వెతికినన్నాళ్ళు వెతికింది. అతనిజాడ యేమాత్రం తెలియరాలేదు నీలికి,

పగ తీర్చుకోగలనన్న పట్టుదల సన్నగిల్లుతుంది. నీలిలో ఓమూల సన్నగిల్లుతున్న పగ, తాండవం చేస్తున్నది. మరోమూల తాండవం చేస్తున్నా తన గర్భంలో జరుగుతున్న వింత కదలికలు నీలిని శోకతప్తను కావించుతున్నవి. తన మదిలో చిక్కుకున్న వలయాలలో చిక్కుకుపోయింది నీలి.

"తను తల్లి కాబోతుందా? ఎంత శోచనీయం!" ఆత్మ ఘోషించింది.

పండుటాకులను వింపుకున్న తన జీవితంలో ఎండమావులు చుట్టుముట్టినాయి. "ఇప్పుడు తనేం చేయాలి?"

ఎడారిలో మోడులా మిగిలింది తన బ్రతుకు.

గాలివానకు చలించే ఆకులా అల్లల్లాడిపోతుందామె హృదయం. మొదలో ఆక్రోశిస్తున్న ఆవేదన ప్రేమ్‌చంద్‌పై కసితీర్చుకోవాలన్న ఆవేశం మరొక వంక వెలికి తెస్తుంది.

నీలి నిప్పులాంటిదని గూడెంఅందరికి తెలుసు దాని అయ్య అంటూండేవాడు అప్పుడప్పుడు, "అది బతికినంత కాలం దాని శీలాంటి కళంకం వాటిల్లదని" మరి యీనాడు యీ విధంగా జరిగిన దానికి కలవరపడుతూ తనకు తనే హేయంగా చూసుకుంటుంది.

దూరాన యేదోపక్షుల కిలకిలారావం. అందులో ఏదో అపహాస్యం "కన్నెవు. తల్లి వవుతావా?" అన్న అవమానం ఆమెను తర్కిస్తుంది. "కత్తితో పొడుచుకు చావు" అన్న సందేశం వెలిబుచ్చుతుంది. "అవును తను చావాలి? బ్రతికి యేమి సాధించాలని? తనెందుకు బతకాలి? ఎవరి కోసం బతకాలి? పరిపరి విధంగా హృదయం పరితపించిపోతుంది.

ఒక్కసారి దిక్కులు పిక్కటిల్లేలా యేడ్చేసింది.

కపోలము మీదుగ కారుతున్న కన్నీటిధారలు వుండనని బయటకు పరుగులు తీస్తున్నాయి.

ఆ సమీపంలో వున్న వాగులు, బాధతో ప్రతిధ్వనించాయి. ఆమె బ్రతుకులో యీ ఘాతుకం ఒక పెను తుఫానుగా నిలిచింది.

దూరం నుంచి నక్కల అరుపులు. దగ్గర్లో కీచురాళ్ళ ధ్వనులు, చెట్లమీద ఎగురుతున్న పక్షుల రెక్కల రెపరెపల సందడులు, గుడ్లగూబల భయంకర నినాదాలు. గబ్బిలాల గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఆవేదన అంతరంగాన్ని తొలిచి వేస్తుంటే, ఆవేశం అణువణువునా చిందులు వేస్తోంది.

హృదయం విషాదగీతాన్ని ఆలపిస్తోంది.

పాపభూయిష్టమయిన ఆ భావనలే పునశ్చరణ చేస్తున్నాయి నీలి మనసును.

దినదినమొక దుస్వప్నంగా, జీవితమొక పెద్ద శాపంగా, క్షణమొక యుగంగా రోజులు గడుపుతుంది.

ఆకళ్ళల్లో ఆశాజ్యోతులు కొడిగట్టి, పెదవుల పైన చిరునవ్వు ఎండిపోయింది.

పరవళ్ళు త్రొక్కే వుత్సాహం, హృదయంలోనే బందీ అయిపోయింది.

ఝుం ఝూ మారుతం ఒక్కసారిగ వస్తుంది.

తన జీవితం తనకే జుగుప్సగా కనిపించింది.

ఆమె హృదయంలో కోటి సాగరాలు ఘోషించాయి.

మనసు చలించిపోయింది.

పొంగి వస్తున్న వుద్రేకాన్ని, ఆవేశాన్ని. అణచిపెట్టలేక పోయింది.

మెల్లిగ మొలలోనుంచి కైజారు తీసింది

(మిగతా 58 వ పేజీలో)

కొన్నది. పంజాబ్ హాకీలో జాతీయ పోటీవిజేతలు. టెన్నిసు ఆటలో గౌరవ మిశ్రా రామనాథన్ కృష్ణన్‌ను సంవత్సరము మొదటిలో జరిగినపోటీల యందు ఓడించగా, విజయ అమృతరాజ్ ఇద్దరిని యిటీవల జరిగిన పోటీలో ఓడించి అందరిని ఆశ్చర్యపరచిరి.

అహమ్మదాబాద్‌లో జరిగిన జాతీయ టేబుల్ టెన్నిసు పోటీలయందు నిరాజ్ బజాజ్ గెల్పు పొందిరి.

మొత్తముమీద 1972 సంవత్సరమున క్రీడా రంగమున ఏ విధమైన పురోభివృద్ధి జరుగలేదని అనవచ్చు. మన క్రీడా సమాఖ్య అధినేతలుతమలో తాము కీచులాడుకొనక ఐక్యతతో మెలగవలసిన అవసరము ఎంతో కలదు. ఎల్లప్పుడు మహానగరములలో తమకు కన్పించు కొందరు యువకులే ఎప్పటికైనా మనకు అంతర్జాతీయ రంగమున ఖ్యాతి ఆర్జించుదురను అభిప్రాయము యిప్పటికైనా మార్చుకొని దేశము నలుమూలలు పర్యటించి ప్రోత్సాహము లభించక నిరాశతో యున్న రత్నాలను వెదకి పట్టుకుని సాన పెట్టిన మనకు ఒలింపిక్ ఆటలయందు స్వర్ణ పతకములు లభించు అవకాశములు కలవు. మనది సువిశాల దేశము. మనకన్న ఎంతో చిన్న దేశములు సాధించినటువంటి ప్రగతి మనము సాధించలేక పోవుటకు కారణము వారిలో గల జాతీయత, కృషి, పట్టుదల, మనలో లేకపోవటమే మన క్రీడా సమాఖ్య అధినేతలలో గల ఈ లోపమే మన యీ దుస్థితికి కారణము.

★

# ఉత్తరాలు

[2 వ పేజీ తరువాయి]

16-3-73 సంచిక "కలిసిన మనసులు" "వింత మనుషులు", "రాలిన పూవులు", ఈ మూడు సీరియల్స్ మన పత్రికకే హైలైట్. నేటి యువతి, అద్దం అంతరాత్మ, దీపాన్ని ఆర్పకు కవితలు చాలా సహజంగా చిత్రించారు రచయితలు. వారికి మా కృతజ్ఞతలు.

ఎ. రాజమోహన్, వి. ఆదాంరాజు,
వి. జాన్‌సన్ (మందమర్రి).

ఈ వారం 16-3-73న వెలువడిన ప్రగతి సీరియల్స్‌లో "వింతమనుషులు", "రాలిన పూవులు" చాలా ఇంట్రెస్టుగా యున్నవి. కథలలో "నిదురించిన మానవత్వం" చాలా బాగుంది. ఇందు నాగరాజువంటి దుర్మార్గుల వల్ల, సుబ్బారావువంటి అసమర్థుల వల్ల ఎంతమంది రవివంటి పసిపిల్లలు బలైపోతున్నారో అని బాధపడినా చివరకు నాగరాజులో నిదురించిన మానవత్వం మేలుకొనటం చాలా సంతృప్తి అనిపించింది. ఎదైనా తమ దాకా వచ్చేవరకు తెలుసుకోలేని నాగరాజువంటి మూర్ఖులకు ఈ కథ చక్కని గుణపాఠం. రచయిత చిత్రపు హనుమంతరావుగారికి మా స్పెషల్ థ్యాంక్స్ "నేటి యువత" అనుకవిత వాస్తవానికి చాలా దగ్గరగా యుంది.

బి. డార్జికుమారి, దేవేందర్, మధు, మాధవి,
భాస్కర్, శాంతకుమారి,
హైద్రాబాద్-4.

# ఆహుతి

(14 వ పేజీ తరువాయి)

బయటికి.

ముఖంమీద ముచ్చెమటలు క్రమ్ముకున్నాయి.

శరీరంలో నరాల పట్టు తప్పింది.

ఉక్కిరి బిక్కిరై పోయింది.

గుండెల్లో దూసుకు పోయేటట్టు పొడుచుకుంది గట్టిగా —

కెవ్వ్‌మని కుప్పగా కూలిపోయింది.

మెల్లిగా కళ్ళుమూసు కుంటున్నాయి.

స్వర్ణ వర్ణంలో మెరిసే శరీరము నెమ్మదిగా నల్లరంగు పులుముకుంటూంది.

భూతలమే అగాధంలోకి కృంగిపోతున్నట్లనిపిస్తుంది.

ప్రపంచమే తిరిగిపోతున్నట్లు కనిపిస్తున్నది.

హోరున వీచే సమీరము స్తంభించి, జాలిగా చూస్తున్నది.—

కొండలు, లోయలు, వాగులు పుస్సురంటున్నాయి.

గొంతు పెకలించుకుని "మా...వా...వో... తూం...దా...మా...వా...ని...న్ను...వి... డి...చి...దూ...రం...గా...పో...తూం...దా న...న్ను...మ...రి...చి...మా...వా... న...న్ను...మ...రి...సి...పో..." అంటూ తనువును వదిలేసింది నీలి.

చుట్టూ నిలిచియున్న మహీజములు సానుభూతి సూచనగా మౌనంతో తలలు వంచుకున్నాయి.

కాలం కళ్ళు మూసుకుంది.

విధి వికటాట్టహాసాలతో వికటంగా నవ్వింది. ఒకసారి—

"ఆరని అగ్నిజ్వాల రక్తపు మడుగులో అణిగి పోయింది."—

❋

# స్వీకారం

## మనసులు మారాలి

[సాంఘిక నాటకం]
రచన : కె. కె. రావు
వెల : రు. 4.00

## కథా నాయకుడు

[నా ట క ం]
రచన : యం. ఎ. బాషా
వెల : రు. 5.00

## రహస్య మందిరం

[నా ట క ం]
యం. ఎ. బాషా
వెల : రు. 5.00

## దీపావళి

(నరకాసుర)
పౌరాణిక నాటకం
రచన : వేదాల వేంకటప్పలాచార్య
వెల : రు. 3.00.
పై ప్రతులకు చోటు :
ఆంధ్రరత్న బుక్‌డిపో, తెనాలి.

## వియత్నాం జాతీయ విమోచన సమరం

(సాధారణ పంథా-వ్యూహం-ఎత్తుగడలు)
రచన : వి. యన్‌గియాప్
(వియత్నాం ప్రజాతంత్ర రిపబ్లిక్ రక్షణమంత్రి)
అనువాదము : వానిరెడ్డి సత్యనారాయణ
వెల : రు. 2.00
ప్రతులకు : వానిరెడ్డి సత్యనారాయణ, కావూరు.
(వయా) చెరుకుపల్లి.
రేపల్లె తాలూకా (గుంటూరు జిల్లా)

## సోవియట్ సోషలిస్ట్ రిపబ్లిక్కులు

(సోవియట్ ల్యాండ్ నెహ్రూ అవార్డు పొందిన వ్యాసాలు)
రచన : జె. నరేంద్రదేవ్.
వెల : రు. 5.00.
ప్రతులకు : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.
ఏలూరురోడ్డు : : విజయవాడ .2

Printed and Published on behalf of Naveenandhra Printing, Industrial and Agricultural Company (P) Ltd. by M. Nagabhushanam, at Swatantra Art Printers, Vijayawada-4. Editor - M. Chandhrasekhara Rao. Regd. No. H. 958.